RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 ఆదివారం 29 సెప్టెంబర్ 2024

Digital Edition

## మహిళనే ఇంటి యజమానిగా డిజిటల్ కార్డు

**మన సాక్షి గొంతుక డెస్క్**



కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలని, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలు కార్డు వెనుక ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు (ఎఫ్ఎసీ) సంబంధించి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై ఈ నెల 25వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు రాజస్థాన్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్రల్లో పర్యటించిన అధికారులు చేసిన అధ్యయనంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కార్డుల రూపకల్పలో ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు, కార్డులతో కలిగే ప్రయోజనాలు, లోపాలను అధికారులు వివరించారు.

అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ డిజి కార్డుల రూపకల్పనపై అధికారులకు పలు ఆదేశాలు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న రేషన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఐటీ, వ్యవసాయ, ఇతర సంక్షేమ పథకా డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ చేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల కార్డుల రూపకల్పన, జారీలో ఉన్న మేలైన అంశాలను స్వీకరించాలని, లోపాలను పరిహరించాలన్నారు. బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డుల వంటి అనవసర సమాచారం సేకరించాల్సిన పని లేదన్నారు.

## సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడాలి

**మన సాక్షి గొంతుక డెస్క్**



దేశ సుసంపన్న సాంస్కృతిక వారసత్వాన్నికాపాడుకోవడం, ప్రోత్సహించడం అందరి సమష్టి బాధ్యతని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతిక వైవిధ్యం, సంగీతం, కళలు, సంప్రదాయ వస్త్రధారణను దేశ వారసత్వంగా అభివర్ణంచారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజల సంప్రదాయాలు, జాతుల గురించి దేశ ప్రజలందరికీ తెలియజేసేందుకే 'భారతీయ కళా మహోత్సవ్'ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారతీయ కళా మహోత్సవ్ తొలి ఎడిషన్ను సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపదీ ముర్ము శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఈశాన్య, దక్షిణాది ప్రాంతాల మధ్య వార ధిగా ఈ ఉత్సవం నిలుస్తుందన్నారు. దక్షిణాది ప్రాంతాల మధ్య వార ధిగా ఈ ఉత్సవం నిలుస్తుందన్నారు.

కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెఖావత్ మాట్లాడుతూ దేశంలోని విభిన్న సంస్కృతుల ప్రదర్శన దేశ ఐక్యతను చాటుతుందన్నారు. మంత్రి సీతక్క తెలంగాణ ప్రభుత్వం తరపున రాష్ట్రపతిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్, అరుణాచల్ ప్రదేశ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ కె. త్రివిక్రమ్ పట్నాయక్, మణిపూర్, అస్సాం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, మేఘాలయ గవర్నర్ సీ. హెచ్. విజయశంకర్, సిక్కిం గవర్నర్ ఓం ప్రకాశ్ మాథుర్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆయా రాష్ట్రా ల కళాకారులు, అధికారులు పాల్గొ న్నారు.

## ఏఐ సాయంతో న్యాయం జరిగేలా చూడాలి:

**మన సాక్షి గొంతుక డెస్క్**

ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమ మేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమమేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. ధనికులతో పోలిస్తే పేదలు న్యాయంపొందలేకపోతున్నారని.. మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్కు అన్నారు. నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీహెచ్, ఎల్ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు.




## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న సిట్ బృందం

**మన సాక్షి గొంతుక డెస్క్**



తిరుమలలో శ్రీవారిని సిట్ బృందం చీఫ్సర్వశ్రేష్ఠ త్రిపాఠి శనివారం దర్శించుకున్నారు. విజయవాడ నుంచి బయలు దేరిన ఆయన తిరుపతికి వెళ్లి అక్కడి నుంచి తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ సమీపంలో తయారవుతున్న లడ్డూల తయారీని, వాడుతున్న సరుకులను చీఫ్ త్రిపాఠి పరిశీలించారు. ఆయన వెంట సభ్యులు సీతారామారావు, నారాయణ స్వామి తదితరులున్నారు.

## కూల్చివేతలు మానుకో..

### పేద ప్రజల ఉసురు పోసుకోవద్దు

**మన సాక్షి గొంతుక డెస్క్**



మూసీ ప్రక్షాళన పేరిటనదీ పరివాహక ప్రాంతంలో ఉన్న నిర్మాణాలను కూల్చేసేందుకు సిద్ధమైన సీఎం రేవంత్ సర్కార్పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీర్రావు నిప్పులు చెరిగారు. మూసీలో నీళ్లు పారించాలి అనుకుంటున్నావా..? పేదోళ్ల కన్నీళ్లు, రక్తం పారించాలి అనుకుంటున్నావా..? అని రేవంత్పై హరీశ్రావు మండిపడ్డారు. గాంధీ ఆస్పత్రి వద్ద హరీశ్రావు మీడియాతో మాట్లాడారు. హైడ్రా వేధింపులు భరించలేక.. ఆందోళనతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటికే 3 ఆత్మహత్యలు జరిగాయి. ఇంకా ఎంత మందిని చంపదలచుకున్నావు. బుచ్చమ్మది ఆత్మహత్య కాదు.. ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్య. నీ యొక్క తప్పిదాలు, చర్యల వల్ల పేదోళు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దేని కోసం మూసీ సుందరీకరణ చేస్తున్నవ్. ఎంత మందిని పొట్టన పెట్టుకోదలుచుకున్నావ్.. ఈ రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి.. వాటిని షరిష్కరించు అని హరీశ్రవు సూచించారు. గాంధీ ఆస్పత్రిలోని ప్రయివేటు మెడికల్ షాపుల వద్ద లైన్లలో నిలబడి మందులు కొంటున్నారు. ఆస్పత్రిలో ఉచితంగా ఇచ్చే పారాసిటామల్, గ్యాస్ సమస్యకు వాడే మందుల్లేక విలవిలలాడిపోతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వీర్యం చేశారు రేవంత్ రెడ్డి. రెసిడెన్షియల్ హాస్టల్లో పిల్లలు అస్వస్థతకు గురై ఆస్పత్రుల పాలవుతున్నారు. వ్యాధులతో లక్షలాది మంది బాధపడుతున్నారు. ఆ పనుల మీద రివ్యూ చేయమంటే కూల్చే పనిమీద పడ్డడు. నీవు పని చేయ్.. హైదరాబాద్ను నిలబెట్టే పయత్నం చేయ్. ఈ పిచ్చి ప్రయత్నాలు మానుకో.. కూల్చివేతలు మానుకో.. పేద ప్రజల ఉసురు పోసుకోవద్దని హెచ్చరిస్తున్నాం అని హరీశ్రావు తేల్చిచెప్పారు.

## గనులను మింగేసిన

### ప్యాలెస్ నేతపై దృష్టి పెట్టండి

**మన సాక్షి గొంతుక డెస్క్**



గనుల అక్రమాలపై సిబిఐ విచారణ జరపాల్సిందే వెంకటరెడ్డి వెనుకు అసలు సూత్రధారి ఎవరో అందరికీ తెలుసు గనులను మింగేసిన ప్యాలెస్ నేతపై దృష్టి పెట్టండి ఎపి ప్రభుత్వానికి పిసిపి చీఫ్ షర్మిల వినతి. గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన మైనింగ్ మాఫియా నేతపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఎపిపిసిసి చీఫ్ షర్మిల డిమాండ్ చేశారు.. ఈ స్కామ్ లో గనులశాఖ (ఏపీఎండీసీ) మాజీ ఎండీ వెంకటరెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసిన దానిపై ఆమె స్పందిస్తూ ట్వీట్ చేశారు.


వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గనుల దోపిడీకి సంబంధించి వెంకటరెడ్డి వంటి తీగలే కాకుండా, పెద్ద డొంకలు కూడా కదలాలని పేర్కొన్నారు. ఆ పెద్ద డొంక ఏ ప్యాలెస్ లో ఉన్నా విచారణ జరపాలని స్పష్టంచేశారు. రూ. 2,566 కోట్ల దోపిడీకి పాల్పడిన ఘనుడు వెంకటరెడ్డి అయితే, తెరవెనుక ఉండి అన్నీ తానై వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనాపాఠి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని షర్మిల వివరించారు. అయితే, తెరవెనుక ఉండి అన్నీ తానై వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనాపాఠి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని షర్మిల వివరించారు.

"ఐదేళ్లుగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుతిన్నారు. అస్మదీయ కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారు నిబంధనలను బేఖాతరు చేసి వారు అనుకున్న కంపెనీకి టెండర్లు కట్టబెట్టారు. ఎన్జీటీ నిబంధనలను సైతం తుంగలో తొక్కారు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన నిధులను సొంత ఖజానాకు తరలించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ స్కాంపై ఏసీబీతో విచారణతో పాటు, సమగ్ర దర్యాప్తు జరిపించాలి. చిన్న చేపలను ఆడించి సొమ్ము చేసుకున్న పెద్ద తిమింగలాన్ని పట్టుకొనేలా దర్యాప్తు జరగాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. సహజ వనరులపై దోపిడీపై సీబీఐ విచారణ కోరండి" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

## డిక్లరేషన్‌పై జగన్‌ది

### అనవసర రాద్ధాంతం

**మన సాక్షి గొంతుక డెస్క్**



తిరుమల డిక్లరేషన్పై మాట్లాడుతున్న ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్కు మక్కా, వాటికన్ నిబంధనలపై మాట్లాడే దమ్ముందా? అని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ నిలదీశారు. బండ్లగూడ జాగీర్లో జరిగిన విద్యారణ్య భవన ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరి మత సాంప్రదాయానికి సంబంధించి వారికి ప్రత్యేక నిబంధనలు ఉంటాయన్నారు. హిందువులపై, తిరుమల డిక్లరేషన్పై మాట్లాడిన జగన్ మరింత అపవాదునుమూటగట్టుకున్నారని విమర్శించారు. జగన్ డిక్లరేషన్ ఇస్తే తప్పేమిటని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో దళితులకు ఆలయ ప్రవేశం కల్పించలేదని, అదే ఇప్పుడు జగన్ ఫాలో అవుతున్నారని విమర్శించారు. కూలుస్తున్న ఇళ్లన్నీ హిందువులవే

హైడ్రా కూల్చుతున్న ఇళ్లన్నీ హిందువులవేనని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తలగోక్కుంటుందని విమర్శించారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని అన్నారు. హైడ్రా కూల్చుతున్న ఇళ్లన్నీ హిందువులవేనని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తలగోక్కుంటుందని విమర్శించారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ ఈ కారణంగా పేదలు రోడ్డున పడనీయవద్దని సూచించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతల కారణంగా పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పట్టడం ఖాయమన్నారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతుందని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ నిధులే అంశంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నికలకు సిద్ధమా? అని సవాల్ చేశారు. స్థానిక సంస్థల లో ఎన్నికల్లో బీజేపీ మంచి విజయం సాధిస్తుందన్నారు.

# యూనిట్ లక్ష్యాలను సాధించిన "రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం"

**-లక్ష్యం సాధించిన సందర్భంగా సుమారు 100 మందితో సమావేశం**

**-ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అరవింద్ కుమార్**




వరంగల్, సెప్టెంబర్ 28 (మన సాక్షి గొంతుక):
గ్రేటర్ వరంగల్ నగరం 3వ డివిజన్‌లో తెలంగాణ రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా చర్మకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అరవింద్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. యూనిట్‌తో మాట్లాడి లక్ష్యాలను సాధించుకునేందుకు అందరూ.. ఐక్యంగా ఉండి లక్ష్యం సాధించినందుకు కమిటీ సభ్యులందరినీ అరవింద్ కుమార్ అభినందించారు. అనంతరం నిరంజన్ సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సభ్యులు జన్ను ఏలియా, లక్ష్మణ్, రాజు, సదానందం, చక్రపాణి, ప్రసాద్, సుమారు 100 మంది హాజరయ్యారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు



వరంగల్, సెప్టెంబర్ 28 (మన సాక్షి గొంతుక):
దేశం కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా ఉరికంబమెక్కిన విప్లవ ధృవతార షహీద్ సర్దార్ భగత్ సింగ్ అని, ఆయన పోరాట స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదళ్ళ శరత్ పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ శివ నగర్ లోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 177వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదళ్ళ శరత్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ పోరాటాలకు నిలువెత్తు నిదర్శనమని, స్వాతంత్ర్య పోరాటంలో యువ రక్తంతో దేశం కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన త్యాగశీలి. నేటి యువతకు ఆదర్శప్రాయుడే కాకుండా రోల్ మోడలని , ఇటువంటి విప్లవనేత జయంతిని పురస్కరించుకుని పాలకుల వినాశకర విధానాలపై గళం విప్పేందుకు విద్యార్థి, యువత నడుం బిగించాలని అన్నారు. సువిశాల భారతదేశంలో 1907 సెప్టెంబర్ 28న పంజాబ్ రాష్ట్రం రాయల్‌పూర్ జిల్లా బంగా ప్రాంతంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఈ యువకిశోరం భగత్‌సింగ్ అని, తన 13వ ఏటనే దేశ స్వాతంత్ర్యోద్యమానికి ప్రభావితుడయ్యాడని, ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో స్వాతంత్ర్య పోరాటానికే వన్నెతెచ్చి దేశాన్ని ఉత్తేజింపజేయడమే గాక బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురు తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, బ్రిటీష్‌వారు దిగుమతి చేసిన దుస్తులను తగలబెట్టి స్వాతంత్ర్యోద్యమంలోనే యువ విప్లవోద్యమానికి తెరలేపారు. 1929లో బ్రిటీష్ అసెంబ్లీలో పొగబాంబు విసిరిన సంఘటనలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేశ్‌లు బ్రిటీష్ పాలకులనే గడగడలాడించారని, ఈ పోరాటంలో విప్లవం వర్థిల్లాలి, శ్రామికవర్గం వర్థిల్లాలి, సామ్రాజ్యవాదం నశించాలి, సోషలిజం వర్థిల్లాలనే ఉత్తేజింపజేసే నినాదాలను కూడా రూపొందించారని, ఎవర్నో హతమార్చేందుకు ఈ చర్యకు మేము ఉపక్రమించలేదు. ప్రజాగ్రహాన్ని చెవికెక్కించుకోలేని బ్రిటీష్ ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకే అని కూడా హింస పట్ల తన వైఖరిని భగత్‌సింగ్ వెలిబుచ్చారని కొనియాడారు. తనకు ఉరి ఖాయమని తెలిసినా ఎక్కడా అధైర్యపడకుండా నిత్యం జైల్లో సైతం అనేక గ్రంథాలను అధ్యయనం చేశారని, అనేక వ్యాసాలను తన డైరీల్లో పొందు పర్చారని గుర్తు చేశారు. లాహోర్ జైలులో 114రోజులు దీక్ష చేసి ఖైదీల డిమాండ్లను పరిష్కరించి రాజకీయ ఖైదీగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ప్రపంచానికి సోషలిజమే మార్గమనే సిద్ధాంతాన్ని చెప్పిన మహోన్నత వ్యక్తులైన మార్క్స్, ఏంగెల్స్, లెనిన్ సిద్ధాంతాన్ని వంటబట్టించుకొని, ఆ ముద్రే తన తుదకంటూ ఉండాలనే కృతనిశ్చయంతో "మార్క్సిస్టు"గా ప్రకటించుకున్నారు. మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా నిలిచిన భగత్‌సింగ్ "నేను ఎందుకు నాస్తికుడినయ్యాను!" అనే దానిపై ఒక స్పష్టమైన వైఖరిని ప్రదర్శించారని, 23 ఏళ్ల వయస్సుకే 1931 మార్చి 23న దేశం కోసం ఉరికొయ్యలు, చెరసాలలు లెక్కచేయకుండా దేశం కోసం ఉరికంబమెక్కి ప్రాణాలర్పించి చరిత్రలో నిలిచిపోయి దేశానికే ఆదర్శప్రాయుడయ్యాడని తెలిపారు. ఆయన మరణం వృథా కాలేదు. అనంతరం ఎందరో యువకిశోరాలు స్వాతంత్ర్య పోరాటంలోకి వచ్చి ఉద్యమించారని అన్నారు. భగత్‌సింగ్ వంటి మహోన్నత ఆదర్శప్రాయుని స్ఫూర్తిని నేటి యువత స్మరించుకుంటేనే చాలదని, ఆ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారథి, నాయకులు అభిరామ్, రాకేష్, ప్రశాంత్, పరమేష్, రాకేష్, మహేష్, ఆఫీస్ ఇన్చార్జి వెంకటాద్రి, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పదవీ విరమణ అభినందన సభ

**మన సాక్షి గొంతుక న్యూస్‌గండీడ్ సెప్టెంబర్ 28**




గండీడ్ మండలం యంపిపిఎస్ రెడ్డిపల్లి పాఠశాలలో పని చేస్తున్న కె.కొండయ్య పదవీ విరమణ అభినందన సభలో ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఆర్ జనార్ధన్, మరియు బదిలీపై వెళ్లిన మండల విద్యాధికారి వెంకటయ్య, పాల్గొని ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని సమాజానికి మార్గదర్శి అని తెలియజేశారు. ఈ సమావేశంలో అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సుధాకర్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, జిల్లా సలహాదారు రవీందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా పిఆర్టియు ఉపాధ్యక్షులు కొండయ్య, టి ఎస్ సి పి ఎస్ ఈ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కేఎం చంద్రకాంత్, టి జి యు ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరిలాల్, గండీడ్ మండల పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు- శ్రీనివాసరెడ్డి %ఆ% కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులు రాజేందర్రెడ్డి, మండల యుటిఎఫ్ అధ్యక్షులు గంట శ్రీనివాస్, టి పి ఆర్ టి యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు- మహిపాల్ రెడ్డి %ఆ% సంజీవరెడ్డి, టి జి యు ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు- రవీందర్ %ఆ% లక్ష్మణ్, టి ఎస్ సి పి ఎస్ ఈ యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు- శ్రీనివాస్ రెడ్డి%ఆ%లక్ష్మయ్య మహమ్మదాబాద్ పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు- భీమ్ రెడ్డి %ఆ%శ్రీనివాస్, మాజి ఎంపీపీ శాంతి రంగ్యా, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణయ్య, రవి తదితరులు మరియు మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల ప్రజలు మరియు రెడ్డిపల్లి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులకు "ఉద్యోగ భద్రత కల్పించాలి"



వరంగల్ సెప్టెంబర్ 28 (మన సాక్షి గొంతుక):
శనివారం సెప్టెంబర్ 28న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులకు పని భద్రత కల్పించాలని,
కనీస వేతనాలు 26 వేలకు పెంచాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని, హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ముందు సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ధర్నా కార్యక్రమానికి సిఐటియు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు టి ఉప్పలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు, మరియు ఇతర ప్రభుత్వ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న నాన్ పర్మినెంట్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు పని భద్రత కల్పించి, 26వేల కనీస వేతనం అమలు చేయాలని, ఈ విషయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ.. కార్మికుల జీవితాలతో ఆటలాడుతూ.. కార్పొరేట్ శక్తులకు యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ.. కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని టి ఉప్పలయ్య తీవ్రంగా విమర్శించారు. అదే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి, యాజమాన్యాలకు ఊడిగం చేసే విధంగా, బానిసల్లాగా మారుస్తూ.. 4 లేబర్ కోడ్లను తెచ్చి, ఇక కార్మికులు 12 గంటలు పని చేసే విధంగా, లేబర్ కోడ్లు అమలుకు రూల్స్ రూపొందిస్తున్నారని టి ఉప్పలయ్య విమర్శించారు.



గత పది సంవత్సరాల పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన కార్మిక వ్యతిరేక విధానాల వల్లనే కార్మికులు ఓటు అనే ఆయుధం ద్వారా కేంద్ర బిజెపికి తగిన బుద్ధి చెప్పి, 63 ఎంపీ సీట్లల్లో ఓడించినప్పటికీ వారికి బుద్ధి రాలేదని, రాష్ట్రంలో బిఆర్టియు టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను ఏ మాత్రం పట్టించుకోకపోవడం వల్ల ఆ పార్టీకి కోలుకోలేని విధంగా ప్రజలు కార్మికులు బుద్ధి చెప్పారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వాల లాగా కాకుండా ప్రజలకు కార్మికులకు మంచి చేస్తదని కార్మికులు ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, మర్చిపోవద్దని
కార్మికుల సమస్యలను పరిష్కరించి, కార్మికులు, ప్రజల ఆదరణ పొందాలని, లేనట్లయితే గత ప్రభుత్వాలకు పట్టిన గతి ఈ ప్రభుత్వాన్ని కూడా పడుతుందని, గుర్తించి మునిసిపల్ మరియు ఇతర ప్రభుత్వ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ నాన్ పర్మినెంట్ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, కార్మిక చట్టాలను, సమాన పనికి సమాన వేతనాలను అమలు చేయాలని టి ఉప్పలయ్య ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు యాస బాబు, సీఐటీయూ నాయకులు మాతంగి నవనీత, కాజీపేట మండల అధ్యక్ష కార్యదర్శులు రెంటాల కోటి, ఎర్ర నరేష్, హసన్ పర్తి మండల అధ్యక్షుడు కార్యదర్శి రేణిగుంట్ల సురేష్, నాగరాజు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, మారపాక అనిల్, ఇమ్మడి సాగర్, జవాన్లు సుధాకర్ రెడ్డి, సతీష్, మౌనిక, శ్రీనివాసు, కరుణ, మంద సువర్ణ, మంద చిన్ని, రోహిత్, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కార్మికుల డిమాండ్లతో కూడిన మెమోరాండం జిల్లా జాయింట్ కలెక్టర్ కి అందజేయడం జరిగింది.

# మాదిగలపై ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలపై "ఈ నెల 30న నిరసన"

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాదిగలపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై**

**-ఈనెల 30న మాదిగ సంఘాల ఆధ్వర్యంలో నిరసన సభ**



వరంగల్, సెప్టెంబర్ 28 (మన సాక్షి గొంతుక):
వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్లో మాదిగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వివిధ పార్టీల లోని మాదిగ నాయకులు వివిధ ప్రజాసంఘాల కుల సంఘాల మాదిగ నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం భారత ప్రధాన న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై అనుకూలమైన తీర్పు ఇవ్వడంతో కొంత మంది మాల నాయకులు ప్రజా ప్రతినిధులు చేస్తున్న కుట్రకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అదే విధంగా వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు మాదిగల పై చేసిన అనుచిత వాక్యాలకు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని తెలియజేస్తూ.. ఈనెల 30వ తేదీన వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో 500 మందితో నిరసన సభ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేయడం జరిగింది. మాదిగ నాయకులు మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో నిజానికి మాదిగ జాతి ఓటు వేసింది. నీకు కాదు కాంగ్రెస్ పార్టీ కి అడ్డదారిలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి మాదిగ బిడ్డల సిట్ ని ఎత్తుకెళ్లిన దొంగవు నీవుమాదిగ బిడ్డలు తిండికి ఉన్న లేకున్నా వాడ వాడన భారతరత్న మహా నేత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పూజించే జాతి బిడ్డలు గుర్తుపెట్టుకోండి ఎమ్మెల్యే నాగరాజు మాదిగ బిడ్డలు మిమ్మల్ని గ్రామాల్లో తిరగనివ్వకుండా చేస్తారు.
పోలీస్ ఉద్యోగి గా పనిచేసి లాండ్ ఆర్డర్ పై అవగాహన లేని నువ్వు సుప్రీంకోర్టు తీర్పు ధిక్కరించె విధంగా మీరు మాలలను ఉసిగొల్పడం కరెక్ట్ కాదన్నారు. ప్రజాక్షేత్రంలో మీరు ఎమ్మెల్యే గా ఉన్నారు. కానీ రాష్ట్రంలో మాజీ ఎమ్మెల్యే లు కావొచ్చు, ఏనాడు జాతుల మధ్య వైరుధ్యాలు పెట్టిన దాఖలాలైతే లేవు. కానీ మీరు ప్రజాక్షేత్రంలో లేరు కాబట్టి కులాల మధ్య అందులోను మాదిగ మాలల మధ్య గొడవలు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న వ్యక్తివి నువ్వు. మాదిగ జాతిని గ్రామ గ్రామాన చైతన్య పరిచి ఎమ్మెల్యే నాగరాజును అడ్డుకుంటాం.. మాదిగ జాతిని విమర్శించే నైతిక హక్కు నీకు లేదని ఇకనుండైన పూర్తి పరిణతో మాట్లాడాలని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ చేస్తుందనే పూర్తి నమ్మకం తెలంగాణ రాష్ట్రంలోని మాదిగలకు ఉందని అన్నారు. నీలాంటి ఒక్కరిద్దరూ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడినంత మాత్రాన వర్గీకరణ ఆపడం ఎవరివల్ల కాదని అన్నారు.
ఈ కార్యక్రమంలో అఖిల పక్షం దళిత నాయకులు మిద్దెపాక రవీందర్, తూల్ల కుమారస్వామి, జన్ను రాజు, కంజర్ల రవి, కంజర్ల మహేష్, వల్లందాసు కుమార్, జన్ను రాములు, జక్కి శ్రీకాంత్, శ్రీనివాస్, మహేష్, అంజయ్య, ఎల్లయ్య, వివేకానంద, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయబద్ధమైన అంతిమ తీర్పు పొందాలంటే

# “లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి”




వరంగల్, సెప్టెంబర్ 28 (మన సాక్షి గొంతుక):

జాతీయ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ–వరంగల్ చైర్మన్స్ బివి నిర్మలా గీతాంబ, బి అపర్ణాదేవి శనివారం తేదీ:28.09.2024 రోజున న్యాయ సేవా సదనము భవనములో “జాతీయ లోక్ అదాలత్” ను ప్రారంభించారు.

ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయమూర్తులు జి ప్రేమలత, మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ – కార్యదర్శి ఎం సాయి కుమార్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ – కార్యదర్శి జె ఉపేందర్ రావు మరియు ఇతర న్యాయమూర్తులు, హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఏసీపి మామునూరు తిరుపతి, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్, బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్, హనుమకొండ జిల్లా ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీకాంత్ మరియు ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివి నిర్మలా గీతాంబ మాట్లాడుతూ.. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు హాజరయి కేసును పరిష్కరించుకోవాలని తెలియజేశారు. కోర్టు చుట్టూ పలుమార్లు తిరగవలసిన పని లేకుండా సుహృద్భావ వాతావరణంలో అప్పీలు లేని, న్యాయబద్ధమైన అంతిమ తీర్పు పొందాలంటే లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లా ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి బి అపర్ణాదేవి మాట్లాడుతూ.. స్నేహపూరిత వాతావరణం లో ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా పరిష్కారం పొంది రాజీ పడాలని కక్షిదారులకు సూచించారు. వరంగల్ జిల్లా అదనపు జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవడం వల్ల కక్షిదారులకే శుభదాయకమని తెలిపారు. ఏసీపి తిరుపతి మాట్లాడుతూ.. రాజీ పడదగు కేసులలోని కక్షిదారులు కోర్టు చుట్టూ తిరగకుండా జాతీయ లోక్ అదాలత్ లో తమ కేసులను ఉపసంహరించుకోవాలని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లాలో –09 బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 3877పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు– 106, యమ్.వి.ఓ.పి. కేసులు– 66, (రూ.3,54,30,000/–) క్రిమినల్ కేసులు–3771 మరియు బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు– 40, (రూ.56,22,981/– ), ఎలక్ట్రిసిటీ పి.ఎల్.సి. కేసులు– 2311, పరిష్కరించడం జరిగింది. హన్మకొండ జిల్లాలో–08బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 7741 పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు– 07, యమ్.వి.ఓ.పి. కేసులు–67 (రూ.3,50,75,000 /–), క్రిమినల్ కేసులు–7625, మరియు బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు–42, (రూ.46,25,562/– ) పరిష్కరించడం జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వివిధ కేసులను పరిష్కరించుటకు జిల్లా వ్యాప్తంగా వరంగల్ జిల్లాలో–08, నర్సంపేట– 01 బెంచీలను, హన్మకొండ జిల్లాలో– 07 , పర్కాలలో– 01 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా లయన్స్ క్లబ్ హనుమకొండ ఆధ్వర్యంలో కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లను అందించడం జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఇరువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఎఫ్ఐరాష్ట్ర నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి,

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం..**




బచ్చన్నపేట: పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కోసం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి మాహ గర్జన ధర్నా నిర్వహించారు, ధర్నా అనంతరం, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులను హైదరాబాద్ ఇందిరా పార్కు దగ్గర అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్య నాయకులపై బి ఎన్ ఎస్ ప్రకారం అక్రమ కేసులు నమోదు రాత్రి వరకు నిర్భందం చేశారని అన్నారు, వెంటనే ఆ కేసులను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ,బచ్చనపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ,ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐమండల కార్యదర్శి మురళి మాట్లాడుతూ, అసలు రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అయినప్పుడు నుండి విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం కనీసం కృషి చేయలేదని ప్రభుత్వ విద్యా పేదలకు అందని ద్రాక్ష ల అయిందని అన్నారు, ప్రభుత్వపాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేవని సంక్షేమ హాస్టళ్ల సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు మెస్ చార్జీలు పెంచాలి అని డిమాండ్ చేశారు, ప్రైవేటు విద్యా సంస్థలలో ఫీజు దోపిడీ అరికట్టాలని అని ఖాళీగా ఉన్న ఎంఈఓపోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, రేవంత్ రెడ్డి విద్యా రంగ సమస్యలు పరిష్కారం చూపకుండా ఉంటే త్వరలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నిఖిల్, ఆనంద్, కార్తిక్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసిన వారు ఎవ్వరైనా సరే శిక్ష పాడాల్సిందే

**-తెలంగాణ రాష్ట్ర జనసేన నాయకుడు, సిద్దు**



**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 28. (చెన్నూర్)**

చెన్నూర్ పట్టణంలోని శనిగ కుంట చెరువు మత్తడిని పెల్చింది ఎవరని, జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకుడు సిద్దు అన్నారు, ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ.. చెన్నూర్ పట్టణంలో ఇలా బాంబులు పెట్టి చెరువులను పేల్చడం అనేది దారుణం అని పేలుళ్ల సంబందించిన వారు ఎంతటి వారు అయినా సరే శిక్ష పాడాలిసిందే అని ఆయన డిమాండ్ చేశారు. చెరువులో నీరు లేక రానున్న రోజుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం లేకపోలేదని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. లేని యెడల జరిగిన సంఘటన పూర్తి వివరాలను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని, హెచ్చరించారు. మత్తడిని బాంబులు పెట్టి ధ్వంసం చేసిన అస్సలు దుండగులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకుడు సిద్దు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఉదయ్ కుమార్, శ్యామ్ కే, రాజు సింగరపు, అప్పల తిరుపతి, విజయ్ కుమార్, సాయికుమార్, క్రాంతి కుమార్, అన్వేష్, లక్ష్మణ్ చారి, దేవేందర్ గౌడ్, అజయ్ కుమార్, నవీన్ కుమార్, రాకేష్ కుమార్, మరియు తదితరులు పాలుగోన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలోఇటీవల మరణించిన కుదుడుల బసవయ్య ,సిద్దమ్మ, కుటుంబ సభ్యులను తమ్మడపల్లికాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున పరామర్శించి 5000/.ఆర్థిక సహాయంఅందించారు, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటుంది అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖఅధ్యక్షులు దాసరి శ్రీనివాసరెడ్డి, రాజిరెడ్డి,చందు,రాజయ్య,రాజు,బుచ్చిరెడ్డి,నాగరాజు,ప్రభాకర్ రెడ్డి,యాదగిరి, రమేష్,నర్సయ్య,స్వామి,బాలరాజు,లింగారెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా బాంధవుడు జగన్మోహన్ రెడ్డి.

**జగన్ వీరాభిమాని బొడ్డు ప్రవీణ్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



యాదగిరిగుట్ట లోని వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి, జగన్ ఆదేశాల మేరకు జగనన్న వీర అభిమాని తెలంగాణ రాష్ట్ర నాయకులు బొడ్డు ప్రవీణ్ మాట్లాడుతూ, తిరుపతిలోని రాజకీయ లబ్ధి కొరకు లడ్డును రాజకీయం చేసినటువంటి చంద్రబాబు దేవుడు ఆయన పైన చర్యలు తీసుకోవాలా ఆ దేవున్ని వేడుకోవడం జరిగిందని, ఏ తప్పు చేయని వైయస్సార్ నాయకుల పైన అబాండాలు వేస్తున్నటువంటి చంద్రబాబు నాయుడు ఆయన ఎన్నికల్లోని ఇచ్చినటువంటి పేద ప్రజలకు హామీలను నెరవేర్చడము చేతకాక ప్రతిపక్ష నాయకుడిపై ఏదో విధంగా బురద చల్లి రాజకీయ కోణంలో ఇలాంటి దుర్మార్గ చర్యలు చేస్తున్నాడుఅని అందుకు తెలంగాణలోని పవిత్రమైనటువంటి యాదగిరిగుట్టలోని ఆ దేవుని ఆశీస్సులుప్రజా ఆశీస్సులు జగనన్న పై ఉండాలని

యాదగిరిగుట్ట సాక్షిగా తెలంగాణ ప్రజలు ఆంధ్ర ప్రజలు గమనించాలని హామీ ఇచ్చిన గ్యారంటీలో అమలు చేయని చంద్రబాబు నాయుడు తెలంగాణలోని ఏదో చేస్తానని కార్యకర్తలకు మభ్యపెడుతూ తెలంగాణలప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఇలాంటి దుర్మార్గ చర్యలు కూడా నీచమైన పనులు కూడా ఒక చంద్రబాబుకే సాధ్యమని తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జయరాజు, నిజంగా కృష్ణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరిని రాహుల్ గాంధీ బయటపెట్టిండు

**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**




బీజేపీ పార్టీ షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ళ వెంకటేష్ గారి అధ్యక్షతన స్థానిక బీజేపీ కార్యాలయంలో ప్రెస్ మీట్ జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోసుపల్లి ప్రతాప్ ,బీజేపీ సీనియర్ నాయకులు,బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారుకార్యక్రమంలో బీజేపీ స్థానిక నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,అందే బాబయ్య,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు విట్యాల నరసింహ,ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి శివశంకర్,ఎస్సీ మోర్చ మున్సిపల్ అద్యక్షులు సురేష్,ఎస్సీ మోర్చ మండల అద్యక్షులు సంగెం శ్రీకాంత్,నవీన్, మోటే శ్రీనివాస్,మల్లేష్, పవన్ తదితరులు పాల్గొన్నారుబోసుపల్లి ప్రతాప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ విచక్షణ లేని మనిషి అని మన దేశ సంస్కృతి సాంప్రదయాలు తనకు తెలియవని,వారు మాట్లాడిన విషయాలు ఈ దేశంలో కానీ ప్రపంచ దేశాలలో కానీ పరిగణనలోకి తీసుకునేంత సిరియస్ నెస్ లేకుంటాదని,వారు ఈ దేశ ఖ్యాతిని దిగజార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారుకాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ,ముందునుంచే దళితుల పట్ల కాంగ్రెస్ పార్టీ వివక్ష చూపుతుందని దానికి ఎన్నో ఉదాహరణలు




ఉన్నాయి అని,కాంగ్రెస్ పార్టీ వైఖరినే రాహుల్ గాంధీ మాట్లాడాడని అన్నారుపార్లమెంటు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఒక ఎజెండా తీసుకుంది అది ఏంటంటే?బీజేపీ పార్టీ ఈ దేశంలో అధికారంలో కి వస్తే ఎస్సీ రిజర్వేషన్ లు తొలగిస్తుందని,కానీఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలి రాహుల్ గాంధీ వాక్యాలపైనఅమెరికా లో జరిగిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ఎస్సీ రిజర్వేషన్ లు తొలగిస్తుందని మాట్లాడారు. దీనిపై కాంగ్రెస్ వక్రబుద్ధి బయటపడిందని అన్నారుదీనిపై కాంగ్రెస్ పార్టీ ఎస్సీలకు క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీ చేసిన వాక్యాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ఎజెండా బీజేపీ ది,ఎస్సీలకు సముచిత స్థానం బీజేపీ పార్టీ లోనే ఇది ప్రజలు గమనిస్తున్నారు కాబట్టే మూడో సారి ప్రధాని బీజేపీ అభ్యర్థి శ్రీ నరేంద్రమోదీ గారిని గెలిపించుకున్నారని, మీ మాయ మాటలు ఎవ్వరూ నమ్మే స్థితిలో ప్రజలు లేరని పేర్కొన్నారు

RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 29 సెప్టెంబర్ 2024

# చెరువులు నింపకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఊర్కోనేది లేదు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేటతపాస్పల్లి రిజర్వాయర్ ప్రతిపాధిత ఆయకట్టు పరిధిలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని చెరువులను గోదావరి జలాలతో నింపిన తర్వాతే ఇతర ప్రాంతాలకు నీటిని పంపింగ్ తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య ఆలేరు ప్రాంతంలోని చెరువులు నింపేందుకు తపాస్పల్లి రిజర్వాయర్ను సందర్శించి అక్కడి నుంచి తమ ప్రాంతానికి నీటిని తీసుకుపోయేందుకు మెయిన్ కాల్వల వద్ద ఉన్న గేట్ వాల్వు కార్యకర్తలతో విప్పించడం సరికాదన్నారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, బచ్చన్నపేట ధూళిమిట్ట మండలాలలోని చెరువులను గతంలో విధంగా నింపాలన్నారు. చేర్యాల ప్రాంత ప్రయోజనాల కోసం నిర్మించిన తపాస్పల్లి రిజర్వాయర్ ఇక్కడి రైతులకు ఉపయోగపడ్డ తర్వాత ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లితే బాగుంటుందని, సకాలంలో వర్షాలు లేక ఇప్పటికే రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదుల అధికారలు తక్షణమే స్పందించి చేర్యాల ప్రాంత చెరువులు నింపాలని లేని పక్షంలో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.

# రేబీస్ వ్యాధి పైన అవగాహన కలిగి ఉండాలి

## వీధి కుక్కల పట్ల అలర్ట్ గా ఉండాలి
## ప్రతీ జీవికి జీవించే హక్కు ఉంటుంది
## పెంపుడు కుక్కలకి ఎప్పటికప్పుడు వ్యాక్సిన్ వేయించాలి



జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా షేక్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

సెప్టెంబర్ 28 ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా జిల్లా పశు వైద్య,పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో స్థానిక ధర్మకంచ జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుక్క కాటు వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ పైన ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,కుక్క కరిచిన వెంటనే చేపించుకోవలిసిన ట్రీట్మెంట్ పద్దతి పైన అవగాహన కలిగి ఉండాలన్నారు.మనుషులకు ఉన్నట్టే... కుక్కలకి,

ప్రతీ జీవికి జీవించే హక్కు ఉందన్నారు.మన ఇంటి పరిసరాల చుట్టూ ఎన్ని కుక్కలు ఉన్నాయి..అవి ఎలాంటి పరిస్థితి లో ఉన్నాయనేది గమనించాలని .... దారి వెంబడి వెళ్ళేటప్పుడు అలర్ట్ గా ఉండాలన్నారు.మార్కెట్ కి గాని,కిరాణం షాప్ కి గాని,ఇంట్లో నుండి ఎవరి నైనా పంపించే ముందు సరైన వ్యక్తి ని పంపివ్వాలన్నారు.ఆహార పదార్థాలు పట్టుకుని వచ్చేటప్పుడు..కుక్కలు వెంట పడకుండా...జాగ్రత్త గా ఎలా రావాలో వారికి చెప్పాలన్నారు.జిల్లాలోని అన్నీ పశు వైద్య శాలలో రేబిస్ వ్యాధి టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.కుక్కలను

పెంచుకునే వారు వాటిని పెంచుకుంటున్నందుకు లైసెన్స్ తీసుకోవాలని... వాటికీ సమయానికి వ్యాక్సిన్ వేపించాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా పశు వైద్య అధికారి రాధాకిషన్ ,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పావని,వెటర్నరీ డాక్టర్ లు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు జరపడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం




**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 28. (చెన్నూర్)**

సిపిఎం చెన్నూర్ ఏరియా మహాసభ కావేరి రవి, బోండ్ల సరిత అధ్యక్షతన చెన్నూర్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా పైళ్ల ఆశయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు. సంకెరవి జిల్లా కార్యదర్శి గార్లు హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి. లేదా ఇల్లు నిర్మాణానికి పది లక్షల రూపాయలివ్వాలి. విద్య,వైద్యం ప్రతి ఒక్కరికీ అందించే విధంగా చూడాలి, ప్రతి ఒక్క విద్యార్థికి చదువు అందించే బాధ్యత ప్రభుత్వాలదే, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పించాలి, రైతులకు రెండు లక్షలు ఏలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, గ్రామాలలో రోడ్లు, కాల్వలు నిర్మించాలని, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. పోడు సాగు భూములకు హక్కు పత్రలివ్వలి, పారేస్తూ శాఖ దౌర్జన్యాలు నిలిపి వెయ్యాలి. చెన్నూర్ ప్రాంతంలో కుల వివక్షత కొనసాగుతుంది. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నా బీజేపీ వైఖరిని ఎండగట్టాలి. చెన్నూర్, భీమరం, కోటపల్లి అనంతరం చెన్నూర్ ఏరియా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కార్యదర్శిగా బోడంకి చందు, కమిటీ సభ్యులు కావేరి రవి, బో%శీ%డ్ల సరిత, సిడం సమ్మక్క, కరీంబి, ఆత్రం శ్రావణ్ కుమార్, రాతిపల్లి నగేష్, నాగజ్యోతి, ఉమారాణి, జే.మరయ్య, పేదం పద్మ, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాయిరాలా రాములు, తాండ్ర అనిల్ బండారి రాజేశ్వరి, రేణుక, యామిని, రమాదేవి, సహన, మధు, కుమార్, లక్ష్మి, బుధక్క, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

విద్యార్థి దశ చాలా కీలక మైనదని... మంచి భవిష్యత్ ఉండాలి అంటే ప్రతీ విద్యార్థి చదువు పైన వంద శాతం దృష్టి సారించాలని,విద్యార్థులు పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కాలేజ్ పరిసరాలను పరిశీలించి అక్కడ ఉన్న మౌలిక వసతుల గురించి కాలేజ్ ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం అక్కడి విద్యార్థులును ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్య సంస్థ లలో చాలా అనుభవం ఉన్న టీచర్ లు,లెక్చరర్ లు ఉంటారన్నారు.విద్యార్థులు ప్రతీ రోజూ కాలేజ్ కి వచ్చి...వారు చెప్పే పాఠాలను శ్రద్ధ గా వింటే ప్రతీ పరీక్ష లో మంచి మార్కులు వస్తాయని కలెక్టర్ అన్నారు.వచ్చే పరీక్ష లలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.పిల్లల మీద తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంటారని,మీరు మంచిగా చదువుకొని ఉన్నతమైన స్థానం లో ఉంటే ..మీ తల్లిదండ్రులు ఎప్పటికి సంతోషం గా ఉంటారన్నారు.జీవితం లో మంచిగా సెటిల్ అవుతే... మీ తల్లిదండ్రులకు ఏ కష్టం కలగకుండా చూసుకోవచ్చని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.


# సమాజహితానికి నిలువెత్తు సాక్ష్యం సిసిసి జనగామ యూట్యూబ్ ఛానల్




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (సెప్టెంబర్ 28):**

సమాజహితం కోసం నేను సైతం అంటూ ప్రసార మాంద్యాలను వేదికగా చేసుకుని అవగాహన, చైతన్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) యూట్యూబ్ ఛానల్.కవులకు, కళాకారులకు కళలకు కణాచి, ఉద్యమాల,పోరాటాల పురిటిగడ్డ, మార్పుకు,చైతన్యానికి మారు పేరు జనగామ. చారిత్రాత్మక జనగామ జిల్లా కేంద్రంలో కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) యూట్యూబ్ ఛానల్ ను సామాజిక వేత్త, ప్రముఖ వైద్యులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ఆలోచనలకు ప్రజా కళాకారులు జి.కృష్ణ పురుడు పోశారు.సామాజిక అంశాలను ఇతివృత్తాలుగా తీసుకొని సిసిసి జనగామ అధ్వర్యంలో రూపొందిస్తున్న వీడియోలు ప్రజలను ప్రేక్షకులను ఆలోచింపజేస్తున్నాయి.గత సంవత్సరం సెప్టెంబరులో ప్రారంబించిన ఈ ఛానల్ప్రముఖ కవి,కళాకారులు అయిలా సోమనర్సింహచారి,లగిశెట్టి ప్రభాకర్,చిలుమోజు సాయికిరణ్,పెట్లోజు సోమేశ్వరాచారి సహాయ సహకారాలతో అనేక రకాల కార్యక్రమాలు రూపొందించి యూట్యూబ్ ఛానెల్ లో అప్లోడ్ చేస్తున్నారు.కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి "కలి అన్నం చేపల పులుసు" లఘుచిత్రంతో ప్రస్థానం మొదలైంది.దివంగత కవి జి.వై.గిరి రచించిన ఓ "వయసు పోరగా పాట",చిలుమోజు సాయికిరణ్ రాసిన "మారాలి బహుజన పాట", జనగామ కవులు కళాకారులచే "జనగామ కలం గళం" లహిరి లలహరిరే బోనాల పాట, లగిశెట్టి ప్రభాకర్ రచించిన రేపటి వెలుగు నవ్య నానీలు పుస్తక ఆవిష్కరణ, కన్నె సహస్ర దశావతారాలు కూచిపూడి,పద్మశ్రీ గడ్డం సమ్మయ్యకు సన్మానం, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి చే పాముకాటుపై అవగాహన లాంటి పలు కార్యక్రమాలు ప్రపంచస్థాయిలో ఈ ఛానెల్ లో పేక్షకులకు అందుబాటులో ఉన్నాయి.ఈ మధ్యకాలంలో అందచందాలు,సౌందర్యం కన్న గుణం ముఖ్యమంటూ తెలిపే సరదా సన్నివేశాలతో యూట్యూబ్ యాక్టర్ కల్ల శ్రీనివాస్ రూపొందిందించిన "ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం" లఘుచిత్రం ఛానెల్ లో ఉహకందని విధంగా శరవేగంగా దూసుకుపోతుంది.వృద్ధాప్యం ఒక శాపం కాదు అది పెద్దలకు సేవ చేసుకునే భాగ్యంగా పిల్లలు భావించాలని,వృద్దులైన తల్లిదండ్రులను అందరు ప్రేమతో ఆదరించాలనే గొప్ప సందేశాన్ని అందించే లగిశెట్టి ప్రభాకర్ రాసిన కథకు స్వీయ దర్శకత్వం వహించి"తనదాక వస్తే" లఘుచిత్రం తక్కువ సమయంలో ఎక్కువ మంది పేక్షకులకు చేరువైంది.అలాగే ఓటు ప్రాదాన్యత తెలిపి ఓటర్లను చైతన్యపరిచే ఇతివృత్తంతో కవి,కళాకారులు అయిలా సోమనర్సింహచారి స్టోరీ,డైరెక్షన్లో "ఎవరు మారాలి" అనే లఘుచిత్రం జనగామ పరిసర ప్రాంతాలలో నిర్మించారు

# గత నాలుగు సంవత్సరాల ఆడిట్ వివరాలు బయట పెట్టాలి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

ఈ నెల 30 వ తేదీన జరిగే మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో గత నాలుగు సంవత్సరాల ఆడిట్ వివరాలు బయట పెట్టాలని,కౌన్సిలర్ లు అందరూ ముక్తకంఠంతో కౌన్సిల్ లో తీర్మానం చేయాలి అని జనగామ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న ఏకైక మున్సిపాలిటీ అయినా జనగామ లో గత కొన్ని సంవత్సరాల నుండి ఖర్చు చేసిన నిధుల వివరాలు బయట పెట్టడం లేదని ఇప్పటికైనా కౌన్సిలర్స్ అందరూ ఆడిటింగ్ వివరాలు బయట పెట్టాలని ఏకవాక్య తీర్మానం సభలో ప్రవేశపెట్టాలని కోరారు.లేనియెడల కౌన్సిలర్ అందరూ దీనికి బాధ్యత వహించాలని అన్నారు.జనగామ మున్సిపాలిటీ లో అవినీతి రాజ్యం ఎలుతున్నది అని గత కమిషనర్ ఏసీబీ కి పట్టుబడటం దీనికి నిదర్శనం అని అన్నారు.జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందరూ చొరవ తీసుకుని ఆడిట్ వివరాలు బహిరంగ పరిచేలా చూడాలని కోరారు.లేని యెడల జనగామ మున్సిపాలిటీ పరిది లో ప్రజలు ఇంటి పన్ను,నల్లా పన్ను,ట్రేడ్ లైసెన్సు ఫీజు తదితర పన్నులు కట్టవద్దని పిలుపును ఇవ్వాల్సి వస్తుంది అని అన్నారు.

# ఏబీవీపీ జనగామ ఆధ్వర్యంలో ఘనంగా

## షాహిద్ భగత్ సింగ్ జయంతి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, ఆధ్వర్యంలో జనగామ మండల కేంద్రంలోని వడ్లకొండ గ్రామంలో ఉన్నటువంటి గ్రీన్ వుడ్ హై స్కూల్ లో షాహిద్ భగత్ సింగ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎబివిపి జనగామ జిల్లా టెక్నికల్ సెల్ కన్వీనర్ చిలువేరు హర్షవర్ధన్ మాట్లాడుతూ షాహిద్ భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను తృణప్రాయంగా చూసి ఉరికొయ్యను ముద్దాడి భారత మాత దాస్యశృంఖలాలను విడిపించేందుకు ప్రాణత్యాగం చేసినటువంటి వీరుడు షాహిద్ భగత్ సింగ్ అని అన్నారు.ఆయన చిన్ననాటి నుంచే జాతీయవాదాన్ని ఊపిరిగా మలచుకున్నటువంటి వ్యక్తి అని,భగత్ సింగ్ ఒక భారతీయ విప్లవాత్మక స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆయన 23 సంవత్సరాల వయస్సులోనే బ్రిటిష్ వలసవాదులచే ఉరితీయబడ్డాడు.అంటే అతనికి దేశం మీద ఉన్న ప్రేమ మరియు దేశ స్వాతంత్ర్యం కోసం అయన తీసుకున్న సంకల్పం ఏలాంటిదో అర్థం అవుతుందని అన్నారు.అంతేకాకుండా భగత్ సింగ్ ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చాడాని,ఇది భారత స్వాతంత్ర్య ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారిందన్నారు షహీద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన్ని ఈ దేశం మొత్తం స్మరించుకుంటుందాని అన్నారు.ఈయొక్క కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మహ్మద్ సల్లాహ్ఉద్దీన్,స్కూల్ యాజమాన్యం మరియు ఏబీవీపీ నాయకులు రాము,రాజు,సంపత్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**



మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన శ్రీ మల్లికార్జున యూత్ అసోసియేషన్ సభ్యుడు బండ సాగర్ అనారోగ్యం కారణాలవల్ల గత పదిహేను రోజుల క్రితం హాస్పిటల్ లో చేరాడు.వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల తోటి యూత్ అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు మంగ శ్రీకాంత్,కోశాధికారి బాల్దె చంద్రమౌళి,యూత్ సభ్యులు బండ భూపాల్,మంగ సోమశేఖర్, గుండా రాజు,చిన్నం ప్రభాకర్,బండ ప్రభాకర్ పాల్గొన్నారు.

# కొండగట్టులో కొండంత భక్తులు

**మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రలలో ఒక్కటైన మల్యాల మండలం ముత్యంపేట–కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని శనివారం కావడంతో భారీగా భక్తుల రాకతో ఆలయంతో పాటు పరిసరాలు కిటకిటలాడాయి.క్యూలైన్లలో భక్తులతో సందడి నెలకొంది.స్వామివారికి ప్రీతికరమైన రోజులైన మంగళ,శని వారాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది.దీంతో శనివారం అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని స్వామివారికి అభిషేకాలు, మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర నాయకులపై పెట్టిన

## అక్రమ కేసులను ఎత్తివేయాలి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి /జనగామ:**




విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్.ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి మహ గర్జన ధర్నా నిర్వహించారు.ధర్నా అనంతరం రాష్ట్ర నాయకులను హైదరాబాద్ ఇందిరా పార్కు దగ్గర అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి అక్రమ కేసులు నమోదు చేశారని వెంటనే ఆ కేసులను ఎత్తివేయాలని జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ పార్క్ వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ,విద్యార్థుల సమస్యలు పరిష్కారం చూపకుండా అరెస్ట్ చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు.రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్ మరియు ఫీజు రీయంబర్స్మెంట్ పెండింగ్ ఉన్నాయని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేవని సంక్షేమ హాస్టళ్లు సమస్యలు అక్కడే ఉన్నాయి.మెస్ చార్జీలు పెంచాలి అని డిమాండ్ చేశారు.ప్రైవేటు విద్యా సంస్థలలో ఫీజు దోపిడీ అరికట్టాలి.ఖాళీగా ఉన్న యంఇఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి విద్యా రంగ సమస్యలు పరిష్కారం చూపకుండా ఉంటే త్వరలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేస్తాం అని హెచ్చరించారు.ఎన్ని కేసులు పెట్టి జైలులో పంపిన ఎస్.ఎఫ్. ఐ విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు ఆర్య,రాజు , అఖిల,పల్లవి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువతభగత్ సింగ్ ఆశయాలను నెరవేర్చాలి

**ఎస్ఎఫ్ఐ మహ్మదాబాద్ మండల కార్యదర్శి మధుసూదన్ రెడ్డి**

**మన సాక్షి గొంతుక న్యూస్గండీడ్ సెప్టెంబర్ 28**



భారత దేశం, సమ సమాజం ఏర్పడాలని భగత్ సింగ్ ఆనాడే అన్నారని ఎస్ఎఫ్ఐ మహమ్మదాబాద్ మండల కార్యదర్శి మధుసూదన్ రెడ్డిఅన్నారు శనివారం భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా మహమ్మదాబాద్ మండలం దేశాయిపల్లిలోని పల్లవి జూనియర్ కళాశాలలో గండీడ్ మండల కేంద్రంలోనివిశ్వభారతి కళాశాలలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరంమాట్లాడుతూ దేశంలో సోషలిస్టు వ్యవస్థ ద్వారానే ప్రజలు సమాన హక్కులను పొందుతారని గాఢంగా విశ్వసించిన పోరాటయోధుడు భగత్ సింగ్ అని అన్నారు పిన్న వయసులోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న వ్యక్తి భగత్ సింగ్ అని అన్నారు అందుకే భగత్ సింగ్ ను ప్రతి ఒక్క యువత అందరూ కూడా స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయం కోసం పాటుపడాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేశవులు. కృష్ణ. శివ. వేణు తదితరులు పాల్గొన్నారు

# ఉదారత చాటిన లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ

## యశ్వంతపూర్ యుపిఎస్ కు క్లాస్ రూం,స్టేజి బహుకరణ

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**



లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో మండలంలోని యశ్వంతపూర్ యుపిఎస్ స్కూల్ కు ఒక క్లాస్ రూము మరియు విద్యార్థినీ విద్యార్థులకు అవసరమయ్యే దాదాపు లక్ష 90 వేల రూపాయలతో స్టేజీ ని నిర్మించి విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమ దాత ఎడమ సంజీవరెడ్డి,యుపిఎస్ యశ్వంతపూర్ హెడ్మాస్టర్ దివాకర్ రెడ్డి అధ్యక్షతన లయన్స్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో విశిష్ట అతిథిగా డీఈవో రాము హాజరయ్యారు.ఈ సందర్భంగా డిఈఓ రాము మాట్లాడుతూ ఇంటర్నేషనల్ లెవెల్ లో లయన్స్ క్లబ్లో ఏనలేని సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటారని అందులో భాగంగా యూపీఎస్ యశ్వంతపూర్ స్కూల్లో దాదాపు 1 లక్ష 90 వేల విలువగల ఒక క్లాస్ రూమ్ స్టేజ్ ఎడమ సంజీవరెడ్డి నిర్మించి ఇవ్వడం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు.జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ జనగామ గోల్డెన్ జూబ్లీ ఇయర్ జరపకుంటున్న శుభ సమయంలో ఈ స్కూలుకు ఒక క్లాసు రూమ్ స్టేజి బహుకరణ చేయడం చాలా గొప్ప నిర్ణయంగా భావించాలని కొనియాడారు ఇదే వేదిక మీద 10 మంది ఉపాధ్యాయులను మరియు 2 ఇంజనీర్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్.వి.డి.జి నరహరి,సుధాకర్ రెడ్డి,కార్యదర్శి డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్,కోశాధికారి కృష్ణ జీవన్ బజాజ్,జిఈటి కోఆర్డినేటర్ పుట్ట హరి కిషన్ రెడ్డి,జిఎస్టి కోఆర్డినేటర్ రేపూరి రమణారెడ్డి,రమణయ్య, లయన్స్ క్లబ్ జనగామ సభ్యులు తీరుపల్లి కృష్ణారెడ్డి,చిదురాళ్ల బాబు, వెంకటనారాయణ, జైన రమేష్,ఎడమ నరసింహారెడ్డి, దయాకర్ రెడ్డి మరియు స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలను నాగపురి కిరణ్ పరామర్శ

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత



**మనసాక్షిగొంతుకబచ్చన్నపేటమండలం**

జనగామ నియోజకవర్గం, బచ్చన్నపేట మండలం కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త యాదగిరి తండ్రి మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి నేనున్నానని ధైర్యం నింపారు. బసిరెడ్డిపల్లి గ్రామ నిరుపేద ముదిరాజ్ సామాజిక వర్గ కుటుంబానికి పొన్నబోయిన ఇందు నూతన్ ప్రసాద్ చిన్న వయసులో వెన్నుపూస సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, వైద్యానికి పెద్దమొత్తములో డబ్బులు అవసరం పడగా, నిరుపేద కుటుంబం కావడంతో, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే మన ప్రాంతానికి ఏ సమస్య వచ్చిన నేనున్న అని పలికే మన ప్రాంత సుపరిచితుడు రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి లక్షయాభైవేల రూపాయల(1,50,000) ఎల్ ఓ సి మంజూరు చేయించారు. అట్టి ఎల్ ఓ సి మంజూరు పత్రాన్ని భాదిత కుటుంబసభ్యులకు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులుమాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ (ఎల్ ఓ సి )ని మంజూరు చేయించిన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి,బచ్చన్నపేట మాజీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి, బాలకిషన్ గౌడ్ ,చెరుకూరి శ్రీనివాస్, ఎండి గౌస్, దాచేపల్లి రాజయ్య ,జంగిలి స్వామి, రాజేష్ ఖన్నా, కంఠం కరుణాకర్, దాసరి శేఖర్,బసిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బాలగోని కనకయ్య, కడకంచి కొమురయ్య, కొడవటూరు గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం శ్రీను, నిమ్మ కరుణాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరబోయిన వెంకటయ్య, చెప్పల చంద్రయ్య, బాలగోని నరసింహులు, బాలగోని బిక్షపతి, బాలగోని కిష్టయ్య, పంజల కర్ణాకర్, సిహెచ్ కనకయ్య, నల్ల మల్లయ్య కొమ్ము లక్ష్మయ్య, పంజాల శ్రీకాంత్, భైరగొని వెంకటేష్, బండకింది వెంకటేష్, కామిడి బుచ్చిరెడ్డి కుక్కసావు సాంబయ్య, పంజల సురేష్, అతుకురు ఐలయ్య, చెప్పల సిద్దిమల్లయ్య,జి.కరుణాకర్ ఎద్దు ఆంజనేయులు,కల్ల ఉప్పలయ్య, కొమ్ము మారుతి,ఉదయ్,రవి, నరేందర్, రాజు, జాగీరు రాజు , బాబు తదితరులు పాల్గొన్నారు.

